క్లుప్తంగా

విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా అర్జున్‌రావు



కామారెడ్డి అర్బన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం (టీఎస్‌జీఆర్‌ఈఏ) కామారెడ్డి యూనిట్ ఎన్నికలు జిల్లా అధ్యక్షుడు నిట్టు విఠల్‌రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు విశ్వనాథం పర్యవేక్షణలో జరిగాయి. అధ్యక్షుడిగా చేపూరి అర్జున్‌రావు, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎస్.రాములు, ఉపాధ్యక్షులుగా పి.సత్యం, బి.విజయబాయి, కార్యదర్శిగా ఎండీ మహమూద్ అలీ, కోశాధికారిగా ఆర్.మనోహర్‌రావు, సంయుక్త కార్యదర్శిగా పి.శకుంతల, కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎ.నర్సయ్య, ప్రచార కార్యదర్శిగా ఎం.రాజేశ్వర్, కార్యవర్గసభ్యులుగా సీహెచ్ చక్రపాణి, ఎం.నాగేశ్వరరావు, పి.శంకరయ్యలు ఎన్నికయ్యారు.

చెరువ కట్ట పనుల పరిశీలన



ఎల్లారెడ్డిరూరల్: తిమ్మాపూర్ పెద్ద చెరువు కట్ట పనులను నీటిపారుదల శాఖ డీఈ వెంకటేశ్వర్లు బుధవారం పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు కట్ట తెగిపోవడంతో చెరువు పూర్తిగా ఖాళీ అయింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు సైతం వస్తున్న నీరు పూర్తిగా వెళ్లిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చెరువు కట్ట తాత్కాలిక నిర్మాణ పనులకు నిధులు మంజూరు కావడంతో పనులు ప్రారంభమయ్యాయి. పనులను డీఈ పరిశీలించి..సక్రమంగా చేయాలని నిర్వాహకులకు సూచించారు.

పాఠశాల తనిఖీ



ఎల్లారెడ్డిరూరల్: మల్లయపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో రాజులు బుధవారం పరిశీలించారు. పాఠశాలలోని రికార్డులను, ఉపాధ్యాయుల హాజరు పట్టికను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు సక్రమంగా బోధన చేయాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు విశ్వనాథం తదితరులున్నారు.

గాయత్రి షుగర్స్‌లో టీఎస్సార్ జన్మదిన వేడుకలు



సదాశివనగర్(ఎల్లారెడ్డి): అడ్లూర్ ఎల్లారెడ్డి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ వ్యవస్థాపకుడు టి.సుబ్బిరామిరెడ్డి(టీఎస్సార్) 82వ జన్మదిన వేడుకలను ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో బుధవారం ఫ్యాక్టరీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఐఎన్‌టీయూసీ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి దాల్‌రాజు మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లయ్య, కోశాధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఓజోన్ దినోత్సవం

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని మర్కల్ స్టేజీ వద్ద గల మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో బుధవారం ఓజోన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మన భూమి, భూమిపైన ఉన్న జీవులను సూర్యుని నుంచి వచ్చే అతినీలాలోహిత కిరణాల బారి నుంచి ఓజోన్ పొర ఎలా రక్షిస్తుందనే అంశంపై ఫ్లాష్ మాబ్ ద్వారా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ మీనా, అధ్యాపకులు పాల్గొన్నారు.

తప్పుల్లేకుండా ఓటరు జాబితా ఉండాలి



బిచ్కుంద(జుక్కల్): ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలని, చనిపోయిన వారి పేర్లు తొలగించాలని తహసీల్దార్ వేణుగోపాల్ అన్నారు. బుధవారం జీపీ కార్యదర్శులు, జీపీవోలు, అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఎల్‌వోలు అందరు ఒకరికొకరు సహరించుకొని 2026, జనవరి నుంచి ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల పేరు నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఇంటింటికి తిరిగి 18 ఏళ్లు నిండిన యువకుల పేర్లు ఓటరు జాబితాలో చేర్చాలి, ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. డీటీ భరత్, ఎంపీడీవో గోపాల్ ఉన్నారు.



ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో.. ఆర్డీవో పార్థసింహారెడ్డి



బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద.. సబ్ కలెక్టర్ కిరణ్మయి



జంగంపల్లిలో భూసాధన సమితి ఆధ్వర్యంలో అమరుల స్థూపం ఏర్పాటు.. నివాళులు



జిల్లా పోలీసు కార్యాలయంలో.. ఎస్పీ రాజేశ్ చంద్ర



జిల్లా కేంద్రంలో.. బీఆర్‌ఎస్ నాయకులు



బీబీపేటలో.. ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేతల త్యాగాలను స్మరించుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



జెడ్పీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేస్తున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



మద్నూర్ డిగ్రీ కళాశాలలో..



మైలారం పాఠశాలలో ..



లింగంపేటలో.. ఎంపీడీవో నరేష్



ఎల్లారెడ్డి డీఎస్పీ కార్యాలయంలో..



దోమకొండలో .. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్



మాచారెడ్డిలో..



ఎల్లారెడ్డి ఏఎంసీ కార్యాలయంలో.. చైర్ పర్సన్ రజిత



గాంధారి తహసీల్‌లో.. తహసీల్దార్ రేణుకా చౌహాన్



జిల్లా గ్రంథాలయ సంస్థలో.. చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి



తాడ్వాయిలో.. తహసీల్దార్ శ్వేత



కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో..



బాన్సువాడలో .. బీఆర్‌ఎస్ నాయకులు

ముమ్మాటికీ తెలంగాణ విద్రోహ దినమే

కామారెడ్డి టౌన్: సెప్టెంబర్ 17న విలీనం, విమోచనం, సమైఖ్యత దినోత్సవం కాదని, ఇది ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమేనని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిందే వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు ఒక్కో పేరుతో ఉత్సవాలు జరుపుకోవడం సరికాదన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో మంది కమ్యూనిస్టులు ప్రాణాలను కోల్పోయారని వివరించారు. ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విద్రోహ దినంగా పాటించాలని డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు జి.సురేష్, ప్రవీణ్, శ్రీకాంత్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామకృష్ణ

అధికారుల సూచనల మేరకే మందులు వాడాలి

నస్రుల్లాబాద్: వ్యవసాయ శాఖాధికారుల సూచనల మేరకే వరి పంటకు మందులు వాడాలని ఏఈవో గ్రీష్మ అన్నారు. బుధవారం మిర్జాపూర్ క్లస్టర్ పరిధిలో గల పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. పంటకు ఎండాకు తెగులు, కంకినల్లి తెగుళ్ల సోకాయన్నారు. రైతులు ఇష్టారీతిన మందులు వాడకూడదన్నారు. దీని కారణంగా పెట్టుబడి పెరిగి నష్టపోతారన్నారు. పంట పొలాల్లో పరిశీలించిన అనంతరం మందులు సూచిస్తామని, తమను సంప్రదించాలన్నారు.

ఆటో యూనియన్ నేతల శ్రమదానం



పెద్దకొడప్‌గల్(జుక్కల్): మండల కేంద్రం నుంచి సముందర్ తండాకు వెళ్లే దారి ఇటీవల కురిసిన వర్షాలకు కొట్టుకుపోవడంతో బుధవారం ఆటో యూనియన్ సభ్యులు అందరూ కలిసి శ్రమదానం చేశారు. రోడ్లపై ఉన్న గుంతలను మొరంతో పూడ్చివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించి ఆకాల వర్షాల వల్ల పాడైపోయిన రోడ్లను పరిశీలించి వెంటనే నూతన రోడ్డు వేయాలని కోరుతున్నారు.

ఇసుక మేటల తొలగింపునకు కొలతలు



లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రం సమీపంలోని పాముల వాగు పరివాహక ప్రాంతంలో ఏర్పడిన ఇసుక మేటలకు బుధవారం అధికారులు కొలతలు తీసుకున్నారు. కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, డీఆర్‌డీవో సురేందర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో నరేష్, ఉపాధి హామీ సిబ్బందితో కలిసి ఇసుక మేటలు, మొరం దిబ్బలు ఏ మేరకు పేరుకుపోయాయని కొలతలు తీశారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా వాటిని తొలగించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఏపీవో నరేందర్, సాంకేతిక, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

గ్రామ పరిపాలన కార్యాలయాలు ప్రారంభం



భిక్కనూరు: మండల కేంద్రంతో పాటు బస్వాపూర్‌లో గ్రామ పరిపాలన కార్యాలయాలను తహసీల్దార్ సునీత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ పరిపాలన అధికారులు ..ప్రజలు, రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ఆర్‌ఐ బాలయ్య, సర్వేయర్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ పరమాత్మగౌడ్, జీపీవోలు కాశీరాం, రమేష్, పోచయ్య పాల్గొన్నారు.

జుక్కల్‌లో కాంగ్రెస్‌కు పూర్వవైభవం

• ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

మద్నూర్/బిచ్కుంద(జుక్కల్): జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తోందని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. బుధవారం బిచ్కుంద సొసైటీ డైరెక్టర్ దర్పల్ సంజీవ్, మరి కొందరు బీజేపీ, బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు డోంగ్లీ మండలం మొగ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, సీఎం జుక్కల్ అభివృద్ధి కోసం ఎన్ని నిధులైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్‌లో చేరుతున్నారని, అందరికి పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. నేతలు గంగాధర్, నాగ్‌నాథ్ పటేల్, భాస్కర్‌రెడ్డి, తుకారాం, అశోక్, దశరథ్ స్వామి, చింతల హన్మండ్లు, సంతోష్ పాల్గొన్నారు.



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక

బాన్సువాడ: అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐసీడీఎస్ పరిధిలోని బాన్సువాడ, బీర్కూర్, పిట్లం, నస్రుల్లాబాద్, నిజాంసాగర్ మండలాలకు కలిపి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహాదేవి, ఉపాధ్యక్షులుగా శివగంగ, రాధ, వజ్రమణి, ప్రధాన కార్యదర్శిగా సవిత, సహాయ కార్యదర్శిగా గౌరి, రోజా, రేణుక, కోశాధికారిగా విజయలక్ష్మి, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా అనురాధ, సలహాదారులుగా సంగమణి, సరితలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మహాదేవి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సహకారంతో యూనియన్ భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని అన్నారు. అనంతరం సీడీపీవో సౌభాగ్యను కలిశారు.



సీడీపీవోతో నూతన కమిటీ సభ్యులు

భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ జయంతి



సదాశివనగర్‌లో విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణులు



ఎల్లారెడ్డిలో హోమం చేస్తున్న భక్తులు



గాంధారిలో..



కామారెడ్డి ఎల్ఐసీ కార్యాలయంలో..

సాక్షి నెట్‌వర్క్: విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో బుధవారం విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పలు చోట్ల ర్యాలీలు చేపట్టారు. భారీ ఎత్తున అన్నదానం చేశారు.



మద్నూర్‌లో ఊరేగింపుగా వెళ్తున్న విశ్వకర్మలు



లింగంపేటలో జెండా ఆవిష్కరిస్తున్న విశ్వకర్మలు



భిక్కనూరులో..



దేవునిపల్లి బ్రహ్మంగారి దేవాలయంలో..

12 గ్రామాలకు నూతన అధ్యక్షుల నియామకం

రాజంపేట: ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి నియోజకవర్గం రాజంపేట మండలంలోని 12 గ్రామాలకు నూతన అధ్యక్షులతో పాటు మండల కార్యవర్గంలో మార్పులు చేసినట్లు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా సరిలాల్, జనరల్ సెక్రెటరీగా శంకరిగారి బాలరాజుతో పాటు 18 మంది కో-ఆర్డినేటర్లుగా నియమించినట్లు పేర్కొన్నారు. బస్వన్నపల్లి శశికాంత్ రెడ్డి(ఆర్గొండ), చౌదరి రాజు(అన్నారం), బ్యాతల కిషన్(కొండాపూర్), ఎనుగుల సాయిలు(గుడితండా), ఇల్యా నాయక్(ఎల్లారెడ్డిపల్లి), అనీల్ గౌడ్(షేర్ శంకర్ తండా), రమేష్ నాయక్(గుండారం), సిద్దిరాం రెడ్డి(నడిమితండా), దేవిసింగ్(ఎల్లాపూర్‌తండా), ప్రవీణ్ కుమార్(సిద్దాపూర్) ఆయా గ్రామాల అధ్యక్షులుగా నియమితులయ్యారు. పార్టీ బలోపేతంతోపాటు రానున్న స్థానిక ఎన్నికలలో పార్టీకోసం పని చేయాలని ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లి వివరించాలని సూచించారు. నేతలు సల్మాన్, వినోద్ మదన్, శ్యామయ్య, శివయ్య సంజీవ రెడ్డి, సహదేవ్, తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు

బీఎల్‌టీయూ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



భిక్కనూరు: మండల కేంద్రంతో పాటు కాచాపూర్‌లో బీఎల్‌టీయూ మహాసభ వాల్‌పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఎల్‌టీయు రాష్ట్ర అధ్యక్షుడు సిద్దరాములు మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అక్టోబర్ 11,12 తేదీల్లో మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి బీడీ కార్మికుడు ఈ మహాసభల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. నేతలు స్వామి, శ్రీను, రాజు, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో మున్సిపల్ సిబ్బంది బుధవారం స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీచౌక్ వరకు సిబ్బంది ర్యాలీగా వచ్చి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరు వారి ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ మహేష్‌కుమార్, సిబ్బంది, తదితరులున్నారు.

సంక్షిప్తం

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

భిక్కనూరు: మండల కేంద్రంలో ఇటీవల గోడ కూలి మృతి చెందిన జాంగిర్ సింగ్ కుటుంబాన్ని బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు గంప శశాంక్ బుధవారం పరామర్శించారు. జాంగిర్‌సింగ్ కుటుంబ పరిస్థితిని చూసి ఆయన రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి బోండ్ల సునీల్, నేతలు రేవంత్, అంజు, అజిత్, గౌస్, కాశీ తదితరులు పాల్గొన్నారు.

పాతరాజంపేట జీపీవోగా రవి నియామకం

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు పాత రాజంపేట గ్రామానికి గతంలో వీఆర్‌వో ఉండే వారని ఆయన ప్లేస్‌లో జీపీవోగా రవిని ప్రభుత్వం నియమించింది.రవిని మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ షేక్ హైమద్, బత్తుల రవి, రాములు, లక్కాకుల రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన హిందీ సాహిత్య సమ్మేళన్

మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలలో బుధవారం నిర్వహించిన హిందీ సాహిత్య సమ్మేళన్ కార్యక్రమం అలరించింది. ఈ సందర్భంగా పాఠశాలలో హిందీ దివస్ సాప్తహిక్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తయారు చేసిన చార్టులు ఆకట్టుకున్నాయి. హిందీ దేశభక్తి గేయాలు, నాటికలు, దోహలు, సంభాషణలు సభను రంజింపజేశాయి. వ్యాసరచన, ఉపన్యాసం, కవిత్వం, చిత్రలేఖనం పోటీల్లో ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

బీమా చెక్కు అందజేత

లింగంపేట(ఎల్లారెడ్డి): నల్లమడుగు గ్రామానికి చెందిన గొల్ల మల్లయ్య ఇటీవల మరణించారు. మల్లయ్యకు సొసైటీలో సభ్యత్వం ఉండటంతో బీమా చెక్కు మంజూరైంది. చెక్కును బుధవారం మృతుడి భార్యకు నల్లమడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రమేశ్ అందజేశారు. సీఈవో మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.